క్లుప్తంగా

నాడు-నేడు పనుల తనిఖీ



నాడు-నేడు పనులను పరిశీలిస్తున్న వెంకటరమణారెడ్డి

గుడిపాల: నాడు-నేడు పనులను వేగవంతం చేయాలని సమగ్రశిక్ష అభియాన్ అసిస్టెంట్ ప్రాజెక్ట్ ఆఫీసర్ వెంకట్రరమణారెడ్డి అన్నారు. బుధవారం చిత్తపార, శ్రీరంగంపల్లె హైస్కూల్‌లో నాడు-నేడు 2వ విడత పనులను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. నాణ్యతగా పనులు చేయాలని, ప్రతి పనినీ సకాలంలో పూర్తి చేయాలన్నారు. కార్యక్రమంలో ఎంఈఓ రామ్‌నాయక్, చిత్తపార ప్రధానోపాధ్యాయులు రెడ్డిశేఖర్, ఇంజినీరింగ్ అసిస్టెంట్ శారద, సీఆర్‌పి వెంకటేష్ పాల్గొన్నారు.

బాలింతలకు దుస్తులు, పండ్లు పంపిణీ

చిత్తూరు రూరల్: మాస శివరాత్రిని పురస్కరించుకుని చిత్తూరులోని శ్రీ సత్యసాయి సేవా సమితిలో బుధవారం రుద్రాభిషేకం నిర్వహించారు. భక్తులతో అభిషేకం అనంతరం జిల్లా ప్రభుత్వ ఆస్పత్రి ప్రసూతి విభాగంలోని బాలింతలకు పండ్లు, తినుబండరాలు, దుస్తులు, స్వామి విభూది పంపిణీ చేశారు. కార్యక్రమంలో నిర్వాహకులు మధుసూదనం, శేషనారాయణ, రుక్మిణి పాల్గొన్నారు.

అగ్ని ప్రమాదాలపై అవగాహన



మాక్‌డ్రిల్ నిర్వహిస్తున్న ఫైర్‌స్టేషన్ సిబ్బంది

చిత్తూరు రూరల్: చిత్తూరులోని బాబు నర్సింగ్ హోమ్‌లో బుధవారం అగ్నిమాపక వారోత్సవాలను నిర్వహించారు. సహాయ జిల్లా అగ్నిమాపక అధికారి కరుణాకర్ ఆస్పత్రిలోని డాక్టర్లు, సిబ్బంది, ప్రజలకు అగ్ని ప్రమాదాలపై అవగాహన కల్పించారు. గాయపడిన వ్యక్తులను, స్పృహ కోల్పోయిన వారిని సురక్షిత ప్రదేశాలకు ఏవిధంగా తరలించాలో మాక్ డ్రిల్ చేశారు. కార్యక్రమంలో శాఖ ఫైర్‌స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

భక్తిప్రపత్తులతో అమావాస్య పూజలు



ఉయ్యాలసేవలో భద్రకాళమ్మ

గుడిపాల: నరహరిపేట చెక్‌పోస్ట్ సమీపంలోని భద్రకాళమ్మ ఆలయంలో బుధవారం అమావాస్య పూజలను భక్తిప్రపత్తులతో నిర్వహించారు. ఉదయం అమ్మవారికి అభిషేకం అనంతరం విశేషంగా అలంకరించి ప్రత్యేక పూజలు చేశారు. సాయంత్రం అమ్మవారికి ఉయ్యాల సేవ నిర్వహించారు. భక్తులకు అన్నదానం చేశారు.

పక్కాగా భూ రీ సర్వే



మాట్లాడుతున్న జాయింట్ కలెక్టర్ శ్రీనివాసులు

శాంతిపురం: జగనన్న శాశ్వత భూహక్కు రీ సర్వే పనులను పక్కాగా, పారదర్శకంగా నిర్వహించాలని జాయింట్ కలెక్టర్ శ్రీనివాసులు ఆదేశించారు. బుధవారం మండల సచివాలయంలో ఆయన సర్వేయర్లు, వీఆర్వోలతో సమావేశమయ్యారు. భూ సమస్యల శాశ్వత పరిష్కారం కోసం సాగుతున్న సర్వేలో ఎలాం టి నిర్లక్ష్యాన్ని సహించేది లేదన్నారు. నిర్దేశిత వ్యవధి లోపు రీసర్వే పనులు పూర్తి చేయాలని చెప్పారు. సర్వే పూర్తి అయిన గ్రామాల్లో సరిహద్దు రాళ్లను నాటడం, భూ హక్కు పత్రాల పంపిణీ కార్యక్రమాలకు ప్రాధా న్యం ఇవ్వాలన్నారు. కుప్పం ఆర్డీవో శివయ్య, తహసీల్దార్ లోకేశ్వరరావు పాల్గొన్నారు.

23న గురుకుల ప్రవేశ పరీక్ష

పలమనేరు: డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయాల్లో 2023-24 విద్యాసంవత్సరం ప్రవేశాలకు ఈనెల 23న పరీక్ష జరుగుతుందని స్థానిక కళాశాల ప్రిన్సిపాల్ పద్మజ బుధవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఇప్పటికే ఆన్‌లైన్‌లో హాల్‌టికెట్లను విడుదల చేశామని పేర్కొన్నారు. ఈనెల 23న ఉదయం పది నుంచి 12 గంటల వరకు ఐదోతరగతి, మధ్యాహ్నం 2 నుంచి 4-30 గంటల వరకు ఇంటర్ విద్యార్థులకు ఈ ప్రవేశ పరీక్ష ఉంటుందని తెలిపారు.

రౌడీ షీటర్లకు కౌన్సెలింగ్

బైరెడ్డిపల్లె: స్థానిక పోలీస్‌స్టేషన్ ఆవరణలో బుధవారం మండల పరిధిలోని రౌడీ షీటర్లకు ఎస్‌ఐ వెంకటనరసింహులు కౌన్సెలింగ్ ఇచ్చారు. ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో ఘర్షణలు, గొడవలకు పాల్పడితే క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు.

వైఎస్సార్ సీపీతోనే రాష్ట్రాభివృద్ధి



స్థానికులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు

చిత్తూరు కార్పొరేషన్: వైఎస్సార్ సీపీ ప్రభుత్వ పాలనలోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యమని ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు పేర్కొన్నారు. బుధవారం స్థానిక 43వ డివిజన్ రాములవారిగుడివీధి పరిసర ప్రాంతాల్లో బుధవారం గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని ఆయన నిర్వహించారు. పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, అధికారులతో ఇంటింటికీ వెళ్లి ప్రజలతో మాట్లాడారు. ఆయా కుటుంబాలు పథకాల పరంగా పొందిన లబ్ధిని సంక్షేమ బుక్‌లెట్లతో వివరించారు. సమస్యలపై ఆరా తీశారు. తన దృష్టికి స్థానికుల సమస్యలు నివేదించిన సమస్యలను పరిష్కరించాలని అధికారులను ఆయన ఆదేశించారు. సమస్యల పరిష్కారానికి ఉద్దేశించి ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఆయన ప్రజలకు చెప్పారు. పథకాల కొనసాగింపు, అభివృద్ధి జరగాలంటే మళ్లీ జగనన్నను ఆశీర్వదించాలని, రాబోవు ఎన్నికల్లో వైఎస్సార్ సీపీకి పట్టం కట్టాలని కోరారు. కార్యక్రమంలో 43వ డివిజన్ ఇన్‌చార్జి సీతాపతి, మేయర్ అముద, చుడా ఛైర్మన్ పురుషోత్తంరెడ్డి, మొదలియార్ కార్పొరేషన్ డైరెక్టర్ జ్ఞానజగదీష్, మార్కెట్ కమిటీ చైర్మన్ రాహుల్‌రెడ్డి, కో-ఆప్షన్ సభ్యులు కిరణ్, నాయకులు రమణ, షరీఫ్, చాన్ బాషా, మనోహర్‌రెడ్డి, వలంటీర్లు పాల్గొన్నారు.

'జగనన్నే మా భవిష్యత్'కు స్పందన



యాదమరి: కొటాల గ్రామంలో..



పూతలపట్టులో..



గుడిపాల: గట్రాళ్లమిట్టలో..

యాదమరి: సంక్షేమ పథకాలు అందించి మమ్మల్ని ఆదుకోవడంతో పాటు మా భవిష్యత్‌కు భరోసా కల్పిస్తున్న సీఎం జగనన్నకు రుణపడి ఉంటామని లబ్ధిదారులు నిర్భయంగా చెబుతున్నారని జెడ్పీ వైస్ చైర్మన్ ధనుంజయ రెడ్డి తెలిపారు. బుధవారం ఆయన మండల పరిధిలో ఆధ్వర్యంలో పలు గ్రామాల్లో వైఎస్సార్‌సీపీ నాయకులతో కలిసి మా నమ్మకం నువ్వే జగనన్న కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రతి గడపకు వెళ్లి లబ్ధిదారులతో మాట్లాడారు. కార్యక్రమంలో నాయకులు మనోహర్ రెడ్డి, దేవరాజులు, చిన్నబ్బ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పూతలపట్టు: పూతలపట్టు మండలం గొడుగుచింత గ్రామంలో బుధవారం 'జగనన్నే మా భవిష్యత్' కార్యక్రమం నిర్వహించారు. సచివాలయ కన్వీనర్లు, గృహసారథులు, నాయకులు ఇంటింటికి వెళ్లి ప్రభుత్వ లబ్ధిని వివరించారు. వారి అభిప్రాయాన్ని సేకరించారు. అనంతరం ప్రతి గడపలో స్టిక్కర్లను అంటించారు. కార్యక్రమంలో మండల సచివాలయ కన్వీనర్ సుధాకర్ రెడ్డి, సర్పంచ్ సుబ్రమణ్యం, సచివాలయ కన్వీనర్ రవిచంద్రారెడ్డి, ప్రభాకర్‌రెడ్డి, జయచంద్రారెడ్డి పాల్గొన్నారు.

గుడిపాల మండలంలో..

గుడిపాల: మండలంలోని గట్రాళ్లమిట్ట, చీలాపల్లె పంచాయతీలో బుధవారం జగనన్నే మా భవిష్యత్తు కార్యక్రమాన్ని వైఎస్సార్ సీపీ నాయకులు నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి సంక్షేమ పథకాలు సక్రమంగా అందుతున్నాయా? లేదా? అని ఆరా తీశారు. ఇళ్లకు జగనన్న స్టిక్కర్లు అంటించారు. వచ్చే ఎన్నికల్లో వైఎస్సార్ సీపీకి తిరిగి పట్టం కట్టాలని కోరారు. కార్యక్రమంలో ఎంపీపీ ప్రసాద్‌రెడ్డి, సచివాలయ కన్వీనర్ సాయి, నాయకులు ఈశ్వర్‌రెడ్డి, శ్రీరాములురెడ్డి, గుణవతి, యోవాన్, గృహసారథులు పాల్గొన్నారు.

చలివేంద్రాల ఏర్పాటు



బంగారుపాళెంలో చలివేంద్రాన్ని ప్రారంభిస్తున్న సర్పంచ్ ఉమాదేవి

బంగారుపాళెం: మండల కేంద్రం బంగారుపాళెం మేజరు గ్రామ పంచాయతీలో ఏర్పాటు చేసిన చలివేంద్రాలను సర్పంచ్ ఉమాదేవి బుధవారం ప్రారంభించారు. స్థానిక బస్టాండ్, ముత్యాలమ్మ ఆలయం వద్ద రెండు చోట్ల చలివేంద్రాలను ప్రారంభించినట్లు కార్యదర్శి శంకరయ్య తెలిపారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్ కామరాజు, మాజీ సర్పంచ్ కృష్ణమూర్తి, వార్డు సభ్యుడు బలిజపల్లె బాబు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

వైఎస్సార్ రైతు భరోసా పథకానికి దరఖాస్తులు

తవణంపల్లె: వైఎస్సార్ రైతు భరోసా పథకాలలకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ఏఓ జి.ప్రవీణ్ తెలిపారు. మండలంలో ఇప్పటివరకు అర్హత ఉండి రైతు భరోసా అందని రైతులు ఆయా ఆర్‌బీకేల్లో దరఖాస్తులు అందజేయాలని సూచించారు. పూర్తి వివరాలకు ఆయా ఆర్‌బీకేల్లో సిబ్బందిని సంప్రదించాలని కోరారు. అదే మండలంలో 523 మంది పీఎం కిసాన్ పథకానికి ఈకేవైసీ చేయించుకోవాలని తెలిపారు.

ఘనంగా పాచిగుంట స్కూల్ వార్షికోత్సవం



పాచిగుంట ప్రభుత్వ పాఠశాల వారికోత్సవంలో ఎంఈఓను సన్మానిస్తున్న ఉపాధ్యాయులు

యాదమరి: ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులు బాగా చదువుకుని ఉన్నత శిఖరాలు చేరుకోవాలని ఎంఈఓ రుక్మిణి కోరారు. మండలంలోని పాచిగుంట పాఠశాలలో వార్షికోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆమె ముఖ్య అతిథిగా విచ్చేసిన ఎంఈఓ మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు స్కూల్ బ్యాగ్, షూలు, పుస్తకాలు, మధ్యాహ్న భోజనంతో పాటు మరిన్ని సౌకర్యాలు కల్పిస్తున్నట్లు వివరించారు. అలాగే గ్రామాల్లో బడిఈడు పిల్లలు అంతా ప్రభుత్వ పాఠశాలలో చేరాలని కోరారు. కార్యక్రమంలో హెచ్‌ఎంలు గుణశేఖర్, ఉపాధ్యాయులు, విద్యాకమిటీ చైర్మన్ మండల పీఆర్టీయూ ఉపాధ్యాయులు సంఘం నాయకులు కనకాచారి, మదనమోహన్ రెడ్డి పాల్గొన్నారు.

శాస్త్రోక్తంగా ద్రౌపదీదేవి కల్యాణం



దాసరాపల్లెలో ద్రౌపదీదేవి కల్యాణం నిర్వహిస్తున్న అర్చకులు, హాజరైన భక్తులు

యాదమరి: మండలంలోని దాసరాపల్లె గ్రామంలో వెలసిన ద్రౌపదీ ధర్మరాజుల ఆలయంలో ద్రౌపదీదేవి కల్యాణాన్ని అర్చకులు శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఉదయం ఆలయంలో మూలస్థానంలో వెలసిన ద్రౌపదీ ధర్మరాజులకు ప్రత్యేక అభిషేకాలు, అలంకరణలు నిర్వహించి పూజలు చేసి భక్తులకు దర్శనం కల్పించారు. అనంతరం ఆలయ మండపంలో పాండవుల, ద్రౌపదీదేవి ఉత్సవమూర్తులను అలంకరించి కొలువుదీర్చారు. వేదమంత్రాలను పఠిస్తూ అర్చకులు మేళతాళాల మధ్య కల్యాణాన్ని శాస్త్రోక్తంగా జరిపించారు. అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో నిర్వాహకులు పరంధామ గౌడ్, తులసీరాం చౌదరి తదితరులు పాల్గొన్నారు.

సూక్ష్మనీటి యాజమాన్య పద్ధతులను పాటించాలి



డ్రిప్ పరికరాలను పరిశీలిస్తున్న అధికారులు

బంగారుపాళెం: పంటల సాగులో రైతులు సూక్ష్మనీటి యాజమాన్య పద్ధతులను పాటించాలని గుంటూరు ఓఎస్డీ సరస్వతి, చితూరు మైక్రో ఇరిగేషన్ ప్రాజెక్టు డైరెక్టర్ మధుసూదన్‌రెడ్డి అన్నారు. మండలంలోని బొడబండ్ల, కూర్మాయిపల్లె గ్రామాల్లో మైక్రో ఇరిగేషన్ పథకం కింద రైతులు అమర్చుకున్న డ్రిప్ పరికరాలను బుధవారం వారు తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 2022-23 సంవత్సరానికి జిల్లాలో 7669 మంది రైతులకు 6681 హెక్టార్లలో మైక్రో ఇరిగేషన్ పథకం కింద డ్రిప్, స్ప్రింకర్లు అందజేసినట్లు తెలిపారు. 2023-24 ఆర్థిక సంవత్సరానికి 7 వేల హెక్టార్లలో లక్ష్యంగా నిర్దేశించారన్నారు. డ్రిప్ పరికరాలు అవసరమైన రైతులు ఆయా రైతు భరోసా కేంద్రాల్లో నమోదు చేసుకోవాలన్నారు. సూక్ష్మనీటి యాజమాన్య పద్ధతులను అవలంభించి రైతులు సాగులో అధిక దిగుబడులు సాధించవచ్చన్నారు. కార్యక్రమంలో ఏపీడీ రమణారెడ్డి, ఎంఐఏఓలు శ్రావణి, సుధాకర్, డ్రిప్ కంపెనీ ప్రతినిధులు శివ, సురేష్ పాల్గొన్నారు.

ప్రజల చెంతకే 'ఫ్యామిలీ డాక్టర్' సేవలు







వైద్య పరీక్షలు చేస్తున్న వైద్యాధికారి ప్రవీణ్‌కుమార్, బంగారుపాళెం:గుండ్లకట్టమంచి గ్రామంలో.., టి.పుత్తూరులో..





యాదమరి: మోర్థానపల్లెలో.., గుడిపాల: రోగులను పరీక్షిస్తున్న డాక్టర్ కఠారి కుమార్

ఐరాల: పేదల చెంతకే ప్రభుత్వ వైద్యం అందించాలనే లక్ష్యంతో రాష్ట్రప్రభుత్వం ఫ్యామిలీ డాక్టర్ కార్యక్రమాన్ని ప్రారంభించిందని స్థానిక పీహెచ్‌సీ వైద్యాధికారి ప్రవీణ్‌కుమార్ అన్నారు. బుధవారం మండలంలోని వేదగిరివారిపల్లెలో ఫ్యామిలీ డాక్టర్ కార్యక్రమంలో భాగంగా 60 మంది రోగులకు వైద్య పరీక్షలు చేసి, ఉచితంగా మందులు పంపిణీ చేశారు. అలాగే గర్భిణులు, బాలింతలు, చిన్నపిల్లలకు, బీపీ, షుగర్ వ్యాధిగ్రస్తులకు పరీక్షలు నిర్వహించారు. అనంతరం అంగన్‌వాడీ కేంద్రంలో చిన్నారులకు రక్త పరీక్షలు చేశారు. అంగన్‌వాడీ కేంద్రాలు, హెల్త్ వెల్‌నెస్ కేంద్రాల్లో ఓఆర్‌ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉన్నాయని చెప్పారు. కార్యక్రమంలో హెల్త్ సూపర్‌వైజర్ శంకరమ్మ, ఏఎన్‌ఎంలు, ఆశావర్కర్లు పాల్గొన్నారు.

బంగారుపాళెంలో..

బంగారుపాళెం: ప్రజలు ఫ్యామిలీ డాక్టర్ సేవలను సద్వినియోగం చేసుకోవాలని మండల వైద్యాధికారి డాక్టర్ లోహిత్‌వెంగల్‌రాయన్ అన్నారు. మండలంలోని గుండ్లకట్టమంచి గ్రామంలో బుధవారం ఫ్యామిలీ డాక్టర్ కార్యక్రమాన్ని నిర్వహించారు. రోగులకు వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. గర్భిణులు, బాలింతలు, చిన్నపిల్లలు, బీపీ, షుగర్ వ్యాధి గ్రస్తులకు వైద్య పరీక్షలు నిర్వహించారు. వేసవిలో ప్రజలు వడదెబ్బకు గురికాకుండా జాగ్రత్తలు పాటించాలని సూచించారు. కార్యక్రమంలో 104 సిబ్బంది పాల్గొన్నారు.

తవణంపల్లెలో..

తవణంపల్లె: మండలంలోని టి.పుత్తూరులో ఫ్యామిలీ ఫిజీషియన్ కార్యక్రమంలో భాగంగా వైద్యాధికారి డాక్టర్ ప్రియాంక ఉచిత వైద్యశిబిరం నిర్వహించారు. శిబిరంలో 75 మందికి వైద్య పరీక్షలు చేసి ఉచితంగా మందులు అందజేశారు. కార్యక్రమంలో సీహెచ్‌ఓ వెంకటరమణ, హెల్త్ సూపర్‌వైజర్ జయమ్మ, హెల్త్ అసిస్టెంట్ శ్రీనివాసులు, సిబ్బంది పాల్గొన్నారు.

యాదమరిలో..

యాదమరి: ఫ్యామిలీ ఫిజీషియన్ కార్యక్రమంలో భాగంగా 14 రకాల రక్తపరీక్షలు, 67 రకాల మందులు ఉచితంగా అందిస్తామని యాదమరి వైద్యాధికారి అనిల్‌కుమార్ నాయక్ తెలిపారు. బుధవారం మండలంలోని మోర్థానపల్లె ఆరోగ్య ఉపకేంద్రంలో 104 వాహనం ద్వారా గ్రామాల్లో ఫ్యామిలీ ఫిజీషియన్ ద్వారా ఉచితంగా రోగులకు చికిత్స అందించారు. కార్యక్రమంలో వైద్యసిబ్బంది పాల్గొన్నారు.

చిత్తపారలో 'ఫ్యామిలీ డాక్టర్'

గుడిపాల: ప్రతి గ్రామంలో వైద్యసేవలు అందిస్తున్నట్లు ప్రాథమిక వైద్యాధికారి డాక్టర్ కఠారి కుమార్ తెలిపారు. బుధవారం చిత్తపారలో ఫ్యామిలీ డాక్టర్ కార్యక్రమం నిర్వహించారు. గర్భిణులు, షుగర్ పేషెంట్లకు చికిత్స చేసి ఉచితంగా మందులను పంపిణీ చేశారు. ఆయన మాట్లాడుతూ, మంచం పట్టిన రోగుల ఇంటి వద్దకే వెళ్లి వైద్యం చేస్తున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో ఏఎన్‌ఎం హేమలత, ఎంఎల్‌హెచ్‌పీ సంధ్య, హెల్త్ అసిస్టెంట్ చంద్రశేఖర్, ఆశావర్కర్లు పాల్గొన్నారు.

పథకాలతో ఇంటింటా సంక్షేమం



గుండ్లకట్టమంచిలో లబ్ధిదారులు పొందిన పథకాల లబ్ధి గురించి వివరిస్తున్న ఎమ్మెల్యే ఎంఎస్ బాబు

- పూతలపట్టు ఎమ్మెల్యే ఎంఎస్ బాబు

బంగారుపాళెం: నవరత్న పథకాలతో ప్రతి ఇంటా సంక్షేమ వెలుగులు నింపిన ఘనత వైఎస్సార్ సీపీ ప్రభుత్వానిదేనని పూతలపట్టు ఎమ్మెల్యే ఎంఎస్ బాబు అన్నారు. బుధవారం మండలంలోని చీకూరుపల్లె గ్రామ సచివాలయ పరిధిలోని గుండ్లకట్టమంచి, నల్లశిద్ధనపల్లె గ్రామాల్లో ఎమ్మెల్యే గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వ సంక్షేమ పథకాలతో ఆయా కుటుంబాలు పొందిన లబ్ధిని సంక్షేమ బుక్‌లెట్లతో వివరించారు. సమస్యలపై ఆరా తీశారు. ఇళ్ల స్థలాలు, పింఛన్లు, కొత్తరేషన్ కార్డులు ఇవ్వాలని, సిమెంట్ రోడ్లు వేయాలని, మురుగు కాలువలు నిర్మించాలని ప్రజలు ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. ఆయా సమస్యలను సంబంధిత అధికారులతో పరిష్కరిస్తామని ఆయన హామీ ఇచ్చారు. ప్రజా సంక్షేమానికి, రాష్ట్రాభివృద్ధికి పాటు పడుతున్న జగనన్న ప్రభుత్వానికి మరోసారి రాబోవు ఎన్నికల్లో ప్రజలు మద్దతు ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. వైస్ ఎంపీపీ శిరీష్‌రెడ్డి, జెడ్పీటీసీ సభ్యుడు సోమశేఖర్, సర్పంచులు శ్రీనివాసులు, బాలాజీ, ధనంజయరావు, సుబ్రమణ్యం, ఎంపీటీసీలు ఇందుశేఖర్‌రెడ్డి, వడ్డెర కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ మొగిలీశ్వర, ఏఎంసీ చైర్మన్ నారే సోమశేఖర్, జిల్లా యూత్ ఉపాధ్యక్షుడు మహేంద్ర, పార్టీ నాయకులు దొరస్వామి, జయదేవ్‌రెడ్డి, చంద్రారెడ్డి, మొగిలిరెడ్డి, కమలాపతిరెడ్డి, తహసీల్దార్ బెన్నురాజ్, ఎంపీడీఓ హరిప్రసాద్‌రెడ్డి, వివిధ శాఖల అధికారులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

నేడు చీకూరిపల్లెలో ..

మండలంలోని చీకూరుపల్లె పంచాయతీలో గురువాఉం ఉదయం 6.30 గంటల నుంచి గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని ఎమ్మెల్యే నిర్వహించనున్నట్లు ఎంపీడీఓ తెలిపారు.

నేటినుంచి సమ్మేటివ్-2 పరీక్షలు



ప్రశ్నపత్రాలను ప్యాకింగ్ చేస్తున్న సీఆర్పీలు

గుడిపాల: మండలంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో 1 నుంచి 9వ తరగతి విద్యార్థులకు గురువారం నుంచి సమ్మేటివ్ అసెస్‌మెంట్-2 పరీక్షలు నిర్వహించనున్నట్లు ఎంఈఓ రామ్‌నాయక్ తెలిపారు. పరీక్షల నిర్వహణపై బుధవారం ఆయన సీఆర్పీలతో సమావేశం నిర్వహించారు. ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు నిర్వహించాల్సిన పరీక్షలను ఎండల తీవ్రత దృష్ట్యా ఉదయం 8 నుంచి 11 గంటల వరకు మార్పు చేసినట్లు చెప్పారు. 1-8 తరగతి వరకు ఓఎంఆర్ ఆధారిత పరీక్షలు ఉంటాయన్నారు. పరీక్షలకు సంబంధించిన ప్రశ్నపత్రాలు, ఓఎంఆర్ షీట్లను క్లస్టర్ వారీగా ప్యాకింగ్ చేశారు. సీఆర్పీలు వెంకటేష్, మల్లికార్జున్, వాణి, ఎమ్మార్సీ సిబ్బంది పాల్గొన్నారు.

బీడీ దెబ్బకు రూ.లక్ష పంట నష్టం!

- 2 ఎకరాల చెరకు తోట దగ్ధం
- పాక్షికంగా దెబ్బతిన్న ఎకరా తోట
- మంటలు ఆర్పిన అగ్నిమాపక సిబ్బంది



సంతపల్లె దగ్గర కాలుతున్న చెరకుతోట మంటలను అదుపుచేస్తున్న అగ్నిమాపక సిబ్బంది

తవణంపల్లె: ఒక్క రూపాయి ఖరీదు చేసే బీడీ..రూ.లక్ష విలువైన పంట నష్టం కలిగించింది. 15 రోజుల్లో చేతికొస్తున్న చెరకు పంటను బుగ్గి చేసింది. దారిన పోయే దానయ్య ఎవరో కాల్చి పడేసిన బీడీ కారణంగా ఆరుగాలం శ్రమించిన రైతుకు కన్నీరే మిగిలింది. వివరాలు..

మండలంలోని ద్వారకాపురానికి చెందిన లక్ష్మణరెడ్డి సంతపల్లె సమీపంలోని తన పొలంలో సుమారు మూడు ఎకరాల విస్తీర్ణంలో చెరకు తోట సాగు చేశారు. బుధవారం సాయంత్రం మంటలు చెలరేగాయి. సమాచారం అందుకున్న చిత్తూరు అగ్నిమాపక సిబ్బంది అరగంట వ్యవధిలో అక్కడికి చేరుకునే వేళకు 2 ఎకరాల తోట పూర్తిగా కాలిపోయింది. మంటలను ఎట్టకేలకు ఆర్పివేశారు. అప్పటికే మరో ఎకరా పంట పాక్షికంగా కాలింది. సుమారు రూ.లక్ష వరకు పంట నష్టం సంభవించిందని, తోట మీదుగా ఎలాంటి విద్యుత్ తీగలు కూడా లేవని, ఎవరో కాల్చి పడేసిన బీడీ కారణంగా ఈ ప్రమాదం చోటుచేసుకున్నట్లు భావిస్తున్నట్లు చిత్తూరు ఏడీఎఫ్ఓ కరుణాకర్ చెప్పారు. అగ్ని ప్రమాదాలు జరగకుండా తగు జాగ్రత్తలు పాటించాలని సూచించారు. చెరకు తోటల దారుల్లో వెళ్లే వ్యక్తులు సిగరెట్లు, బీడీలులాంటికి కాల్చి అక్కడ వేయరాదని ఆయన విజ్ఞప్తి చేశారు.

విధుల్లో అలసత్వం వద్దు



సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీడీఓ గౌరి

పూతలపట్టు: విధుల్లో అలసత్వం వహించవద్దని ఎంపీడీఓ గౌరి పంచాయతీ కార్యదర్శులను హెచ్చరించారు. పూతలపట్టు మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో బుధవారం ఆమె పంచాయతీ కార్యదర్శులతో సమీక్ష నిర్వహించారు. పంచాయతీ కార్యదర్శులు గ్రామాల్లో బాధ్యతగా పని చేయాలని, విధుల పట్ల నిర్లక్ష్యం వీడాలన్నారు. పనివేళలకు ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. ప్రభుత్వం నిర్ణయించిన సమయంలో అటెండెన్స్ వేయాలని, ఆ తర్వాత డుమ్మా కొడితే కఠిన చర్యలు తప్పవన్నారు. పర్యటనకు వెళ్తే కచ్చితంగా మూమెంట్ రిజిస్టర్‌లో నమోదు చేయాలని సూచించారు. నిర్దేశించిన లక్ష్యాలకు అనుగుణంగా పని చేయాలన్నారు. హౌసింగ్ పనులను వేగవంతం చేయాలని ఆమె ఆదేశించారు. సమావేశంలో ఈఓపీఆర్డీ సుశీల తదితరులు పాల్గొన్నారు.

మోటార్ సైకిళ్లు ఢీ : ముగ్గురికి గాయాలు

బంగారుపాళెం: మండలంలోని కేజీ సత్రం వద్ద చెన్నై-బెంగళూరు జాతీయ రహదారిపై బుధవారం ద్విచక్రవాహనాలు ఢీకొన్న సంఘటనలో ముగ్గురు తీవ్రంగా గాయపడినట్లు హెడ్ కానిస్టేబుల్ గజేంద్ర తెలిపారు. ఆయన తెలిపిన వివరాలు.. తవణంపల్లె మండలం టి.పుత్తూరుకు చెందిన రామానాయుడు అతని మనుమడు మనోజ్‌కుమార్ ద్విచక్రవాహనంలో స్వంత పని నిమిత్తం చిత్తూరుకు వెళ్లారు. పని ముగించుకుని తిరిగి స్వగ్రామానికి బయలుదేరారు. మార్గమధ్యంలో కేజీ సత్రం వద్ద రోడ్డు దాటుతుండగా చిత్తూరు గిరింపేటకు చెందిన జయకుమార్ ద్విచక్రవాహనంపై బెంగళూరు వైపు వెళ్తూ ఢీకొన్నారు. ఈ ప్రమాదంలో జయకుమార్‌కు చేయి, రామానాయుడుకు కాలు విరిగి తీవ్రంగా గాయపడ్డారు. మనోస్‌కుమార్‌కు గాయాలయ్యాయి. వారిని స్థానికులు బంగారుపాళెం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అనంతరం మెరుగైన వైద్యం కోసం 108లో చిత్తూరు ప్రభుత్వ ఆసుపత్రికి రెఫర్ చేశారు. పోలీసులు కేసు నమోదు చేశారు.

ఇఫ్తార్ విందులో ఎమ్మెల్సీ భరత్



రామకుప్పం: మండలంలోని బల్ల మసీదులో బుధవారం సాయంత్రం ఇఫ్తార్ విందులో ఎమ్మెల్సీ భరత్ పాల్గొన్నారు. ముస్లింలతో కలసి రంజాన్ ప్రార్థనలు చేశారు.

కుప్పం: కుప్పం అటవీశాఖ రేంజ్ పరిధిలో పనిచేసే సిబ్బందికి ప్రభుత్వం అందజేసిన యూనిఫామ్‌ను ఎమ్మెల్సీ భరత్ అందజేశారు. బుధవా రం కుప్ప అటవీ శాఖ కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. రేంజ్‌లో పనిచేసే సిబ్బంది పనితీరుపై ఎమ్మెల్సీ సంతృప్తి వ్యక్తం చేశారు.